క్లుప్తంగా

జిల్లా కోర్టులో జాతీయ లోక్‌అదాలత్

కాటారం: ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 9వరకు భూపాలపల్లి కోర్టులో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కాటారం ఎస్సై అభినవ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదం, దాడులు, చీటింగ్, వివాహ బంధం, దొంగతనం, ఇతరత్రా రాజీ పడదగిన కేసులు ఉన్నవారు లోక్ అదాలత్‌లో సయోధ్య కుదుర్చుకోవాలన్నారు. గొడవలు వద్దు రాజీమార్గమే ఉత్తమం అని తెలిపారు. లోక్ అదాలత్‌కు హాజరయ్యే ఫిర్యాదుదారుడు, నేరస్తులు తమ ఆధార్‌కార్డు తీసుకొని జేఎఫ్‌సీఎం భూపాలపల్లి కోర్టులో జరిగే లోక్‌అదాలత్‌కు హాజరుకావాలని ఎస్సై పేర్కొన్నారు.

తాపీ మేస్త్రీల సంఘం ఎన్నిక


సురేష్, అధ్యక్షుడు


యోగానందం, ఉపాధ్యక్షుడు

టేకుమట్ల: మండలంలోని రామకృష్ణపూర్ (టీ) గ్రామ తాపీ మేస్త్రీల సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నట్లు తాపీ మేస్త్రీల మండల అధ్యక్షుడు రాంచందర్ తెలిపారు. అధ్యక్షుడిగా కట్ల సురేష్, ఉపాధ్యక్షుడిగా వేమ యోగానందం, ప్రధాన కార్యదర్శిగా ఎండీ రబ్బానీ, కోశాధికారిగా ఇండ్ల రాజేందర్, ముఖ్య సలహాదారులుగా పెద్దోజు మల్లయ్య, కట్ల శ్రీనివాస్, సదానందంలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షుడు నిమ్మల స్వామి, అంబరకొండ మనోహర్, తిరుపతి, స్వామి, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

7వరకు నిరసన కార్యక్రమాలు



భూపాలపల్లి రూరల్: కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 1నుంచి 7వ తేదీ వరకు పార్టీ నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చినట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు తెలిపారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరసన కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెలిశెట్టి రాజయ్య, శేఖర్, రవికుమార్, కోమల, స్వర్ణలత, మహేందర్, రమేష్, రవి, మల్లేష్, చౌదర్ రాజయ్య, గాట్ల రజిత, శారద, రోజ పాల్గొన్నారు.

సన్మానం



భూపాలపల్లి రూరల్: కేటీకే ఓసి-3 ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పనిచేసి బదిలీపై కేటీకే-1గ్రూప్ ఏజెంట్‌గా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్‌ను కేటీకే 5 ఇన్‌క్లైన్ దుర్గామాత ఆలయంలో టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరి సాంబయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శులు ఆర్ కనకయ్య, సమ్మయ్య, సాయిలు, సీహెచ్ కొమురయ్య, రాయమల్లు, అధికార ప్రతినిధి దేవరకొండ మధు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

మహాముత్తారం: మండలంలోని పోలారం గ్రామానికి చెందిన వేల్పుల బానయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు వ్యక్తిగత సహాయకుడు ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు దుర్గయ్య, వంశీరాజ్, మల్లయ్య, రాజయ్య, ఏనుగు రాజేందర్, సుమన్, మేకల మల్లయ్య, తదితరులు ఉన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

చిట్యాల: మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని గోపాలపూర్ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గోపాలపూర్ గ్రామానికి చెందిన మామిడిశెట్టి మధుకర్ (47) అనే వ్యక్తి హనుమకొండలో మేస్త్రీ పని చేసుకునేవాడు. ఈ క్రమంలో పది రోజుల క్రితం సొంత ఊరు గోపాలపూర్‌కు వచ్చి ఇంటి వద్దనే ఉంటున్నాడు. కాగా మద్యానికి బానిసైన వ్యక్తి ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన స్థానికులు చిట్యాల సివిల్ ఆస్పత్రికి తరలిస్తుంగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య శిరిష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

సీపీఎస్ రద్దు చేసే వరకూ పోరాటం


రేగొండలో తహసీల్దార్ సత్యనారాయణస్వామికి వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

మొగుళ్లపల్లి: పెన్షన్ భిక్ష కాదు అది ఉద్యోగుల హక్కు అని సీపీఎస్‌ను రద్దు చేసే వరకు పీఆర్‌టీయూ టీఎస్ పోరాడుతుందని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పోలు నాగరాజు అన్నారు. సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ నాయకులు మాట్లాడుతూ.. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సీపీఎస్ ఉద్యోగులందరికీ గ్రాట్యుటీ మంజూరు చేయాలన్నారు. ఉద్యోగి చనిపోతే వారి కుటుంబానికి పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు సామల రమేష్, ఎన్ రవీందర్, సాంబయ్య, శ్రీనివాస్, కుమారస్వామి, చంద్రయ్య, నాగరాజు, నసిరుద్దీన్, రాజు, సురేందర్, రాజేంద్రప్రసాద్, రాము, శ్రీనివాస్, కవిత, కల్యాణి, శ్రీకళ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిట్యాల: సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పంచిక భగవాన్‌రెడ్డి కోరారు. ఈమేరకు శుక్రవారం మండల కేంద్రంలో తహసీల్దార్ సుమన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాస్, ఉపాధ్యాయులు రహీమ్‌పాషా, మారం తిరుపతి రెడ్డి, హన్మంతు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను తీసుకురావాలని ఎస్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు బుచ్చి రాములు కోరారు. సెప్టెంబర్ ఒకటిని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ జాక్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, రాకేష్, సదయ్య, ప్రకాష్, రహీమా, తిరుమల, రూపశ్రీ తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల(రేగొండ): పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు దుస్స సుధాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం రేగొండ మండలంలోని తహసీల్దార్ సత్యనారాయణ స్వామికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మట్లాడుతూ.. పీఆర్‌టీయూ రాష్ట్ర, జిల్లా శాఖల ఆదేశాల మేరకు సెప్టెంబర్ ఒకటిని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ నల్ల బ్యాడ్జిలతో వివిధ పాఠశాలల్లో నిరసన వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాధాన కార్యదర్శి సూదం సాంబమూర్తి, కృష్ణ, కుమారస్వామి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహదేవపూర్: మండల కేంద్రంలో మండల వనరుల కేంద్రం వద్ద పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం భోజన విరమ సమయంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వామి, తిరుపతి, అశోక్, అనిల్, సారంగాపాణి, అంజుమ్ సిద్దిక్, రషీద్, సర్వత్, సుల్తాన్, మధు, రఘువీర్, తిరుపతి, సర్దార్‌సింగ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.


టేకుమట్లలో..

మల్హర్: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఎస్టీయూ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా జాక్టో పిలుపు మేరకు తాడిచర్ల, చిన్నతూండ్ల ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఎస్టీయూ నాయకులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2004 సంవత్సరం సెప్టెంబర్1 నుంచి అమలవుతున్న నూతన పెన్షన్ విధానం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయుల పదవీ విరమణ అనంతరం భద్రత లేని జీవితాన్ని గడపాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు అని అది భిక్ష కాదని గతంలోనే న్యాయస్థానం తీర్పు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ సంఘం బాధ్యులు రమేష్‌నాయక్, అశోక్, సతీష్‌కుమార్, శంకరయ్య, సదయ్య, శ్రీను ఉపాధ్యాయులు కుమారస్వామి, జగన్‌నాయక్, జయ భాస్కర్, యోగానందం తదితరులు పాల్గొన్నారు.


మొగుళ్లపల్లి: తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు


చిట్యాలలో..


మల్హర్: నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న నాయకులు

పట్టా సర్టిఫికెట్ల పంపిణీ


పట్టాలు పంపిణీ చేస్తున్న అధికారులు

మహాముత్తారం: ప్రభుత్వం 125 గజాలలోపు భూమి ఉన్న నిరుపేదలకు జీఓ 58 ప్రకారం పట్టాలు పంపిణీ చేస్తామని ప్రకటించడంతో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 11 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులను పరిశీలించి అధికారులు 11 మందిని అర్హులుగా గుర్తించి వారికి శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పట్టా సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ సందీప్ ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం


విరాళం అందిస్తున్న పూర్ణచందర్ రెడ్డి

గణపురం: జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నిర్మిస్తున్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి గణపురం పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్‌రెడ్డి రూ.51,116రు విరాళాన్ని శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవకార్యంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ నెల 5,6,7,8న నిర్వహించనున్న ప్రతిష్ఠాపన కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు.

రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ముస్లింలు


బుడిగ జంగాల ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

మహదేవపూర్: మహదేవపూర్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీరాజయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లాలో మంథని తరువాత మహదేవపూర్ పాత తాలుకగా పేరుగాంచిందన్నారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా కాటారాన్ని రెవెన్యూ డివిజన్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారని మహదేవపూర్‌కు అన్యాయం చేశారని వాపోయారు. అలాగే మహదేవపూర్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని మండల కేంద్రంలో రిలే చేస్తున్న నిరాహార దీక్ష బుడగా జంగాల ఆధ్వర్యంలో కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రంలో నియంత పాలన

భూపాలపల్లి రూరల్: రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేసి నియంత పాలన నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కల్పించాలని కోరుతూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గానికి ఎమ్మెల్యే ఒక్కరా లేక ఇద్దరా లేక ముగ్గురా అర్థం కావడం లేదన్నారు. నియోజకవర్గంలో సైతం కుటుంబ పాలన కొనసాగుతుందని కుటుంబ పాలన నుంచి ప్రజలకు విముక్తి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే సతీమణి పక్క జిల్లాకు జెడ్పీ చైర్‌పర్సన్ కాగా భూపాలపల్లిలో అధికారం చేలాయిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే రమణారెడ్డికి వచ్చినట్లు అబద్ధపు ప్రచారాలు దొంగ మాటలు తనకు రావని కేవలం సిద్ధాంతపరంగా పని చేసుకుంటూ ఎమ్మెల్యేగా గెలవడం కోసం కష్టపడుతున్నారని ప్రజలు ఆదరించాలన్నారు. ఈ సారి ఎవరూ అబద్ధపు ప్రచారాలు చేసిన నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచి తీరుతానని అన్నారు. నాయకులు చదువు రామచంద్రారెడ్డి, చాడ రఘునాథరెడ్డి, బట్టు రవి, నిశిధర్‌రెడ్డి, దొంగల రాజేందర్, మందల రఘునాథరెడ్డి, దొంగల కుమార్, గీస సంపత్ కుమార్, కంబాల రాజయ్య, గాదం దేవేందర్, నాంపల్లి కుమార్, విప్లవ కుమార్ రెడ్డి, కంచం నరసింహమూర్తి, జాడిగట్టయ్య, నితిన్ పాల్గొన్నారు.


బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న కీర్తిరెడ్డి

జీతాలు రాక ఆఫీస్‌కు రాని సిబ్బంది

చిట్యాల: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పని చేస్తున్న సిబ్బందికి తొమ్మిది నెలలుగా జీతాలు రాక పోవడంతో నాలుగు రోజులుగా ఆఫీస్‌కు రావడం లేదు. దీంతో కార్యాలయానికి తాళం వేసి ఉంటుంది. బ్యాంకుల్లో క్రాప్‌లోన్ తీసుకోవడానికి బ్యాంకు అధికారుల సంతకాలు కావాలి. కాగా, సంతకాల కోసం శుక్రవారం వచ్చిన రైతులు ఎవరూ లేక పోవడంతో వెనుతిరిగి పోతున్నారు. ఎందుకు రావడం లేదని రైతులు అక్కడి సిబ్బందిని ఫోన్ ద్వారా అడిగితే తమకు జీతాలు రావడం లేదని వారు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి కార్యాలయాన్ని తెరిపించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.


కార్యాలయానికి వచ్చిన రైతులు

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

చిట్యాల: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి వీఓఏలు శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వీఓఏ మండల అధ్యక్షురాలు రజిత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ వీఓఏలకు నేల వేతనం రూ.5వేలు ఉండగా రూ.8వేలు ప్రకటించడం సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఓఏలు ఓంకార్, రామస్వామి, రాజయ్య, రమేష్, చందర్, కుమారస్వామి, షహనజ్, తదితరులు పాల్గొన్నారు.


క్షీరాభిషేకం చేస్తున్న వీఓఏలు

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

● ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

టేకుమట్ల: గండ్ర మోహన్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ శిక్షణను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్ఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతీ వాహనదారుడికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అని అన్నారు. నియోజకవర్గ యువత కోసం ఉచిత డ్రైవింగ్ శిక్షణతో పాటు, డ్రైవింగ్ లైసెన్స్‌లను సైతం అందిస్తున్నట్లు తెలిపారు. డ్రైవింగ్ వల్ల వ్యక్తిగతంగానే కాకుండా, డ్రైవింగ్‌నే వృత్తిగా ఎన్నుకుని ఉపాధి సైతం పొందవచ్చని అన్నారు. 18 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల వారందరూ దరఖాస్తు చేసుకుని డ్రైవింగ్‌తో లైసెన్స్‌ను ఉచితంగా పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎంఆర్‌ఎం ట్రస్టు జనరల్ సెక్రెటరీ గండ్ర గౌతమ్‌రెడ్డి, ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సట్ల రవిగౌడ్, ఆకునూరి తిరుపతి, సర్పంచ్, ఎంపీటీసీలు సంగి రవి, అడగాని రామారావు, గందం సారయ్య, నల్లబెల్లి రవీందర్, చింతలపెల్లి స్వామిరావు, మహిపాల్‌రెడ్డి, పోతనవేని ఐలయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా రజినీకాంత్



భూపాలపల్లి రూరల్: జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన నగునూరి రజినికాంత్‌ను ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన, యువజన కాంగ్రెస్ జాతీయ నాయకులు సాగరికకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్‌రెడ్డికి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావుకు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌లకు రజినీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు.

మండల అధ్యక్షుడిగా రమేష్



టేకుమట్ల: యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన నూనేటి రమేష్‌ను ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ శుక్రవారం తెలిపారు. ఈ మేరకు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు, మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్, ఓబీసీ నియోజకవర్గ చైర్మన్ ఒరంగంటి శేఖర్‌తో కలిసి నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, బండి సుదర్శన్, మండల నాయకులు అల్లం ఓదెలు, మంద నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

వెంకటాపురం(ఎం): మండలంలోని బుర్గుపేట పరిధిలోగల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన దుగ్యాల రాజుకు సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.40వేల చెక్కును బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లింగాల రమణారెడ్డి శుక్రవారం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన రాజు ఆస్పత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్‌ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా జెడ్పీచైర్‌పర్సన్ నాగజ్యోతి చొరవతో నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కందారపు మధుకర్, గొర్రె దీలీప్, ఉమ్మడి సాంబయ్య, వెంకటస్వామి, కిరణ్,రాజు , బిక్షపతి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.


చెక్కు అందిస్తున్న రమణారెడ్డి

ఓటరుగా నమోదు చేసుకోవాలి

మహదేవపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటు నమోదుపై శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ లక్ష్మీరాజయ్య మాట్లాడుతూ.. ఫామ్ 6 నింపి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటురుగా నమోదు చేసుకోవాలని అన్ని గ్రామల్లో బిఎల్‌ఓలు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జన్ను విజయ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్, అధ్యాపకులు రాజు, రమేష్, మున్నయ్య, పరుశురాములు, రజిత, రాజేందర్, మధురి, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌లో..

మల్హర్: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ వై శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2వ ఎస్ఎస్ఆర్‌లో భాగంగా నేడు(శనివారం), రేపు(ఆదివారం) మండలంలోని 22 పోలీంగ్ కేంద్రాల్లో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు స్పెషల్ ఓటర్ క్యాంపేన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 01/10/2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటర్‌గా నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఓటర్ జాబితాలో నమోదై ఉన్న వారు ఏమైన తప్పులు ఉంటే సరి చేసుకోవాలని తెలిపారు.


అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్

ఘనంగా పోషణ్ మాసోత్సవాలు

మొగుళ్లపల్లి: మండలంలోని గుడిపహాడ్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ్ మాసోత్సవాలలో భాగంగా గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాధవి మాట్లాడుతూ.. గర్భిణులు ఆకుకూరలు ఎక్కువ తీసుకోవడం వల్ల రక్తహీనత రాకుండా ఉంటుందన్నారు. అలాగే ప్రతిరోజు రెండు గంటలు మధ్యాహ్నం విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు అంగన్‌వాడీలో అందించే భోజనం పాలు, గుడ్లు సెంటర్‌లోనే తినాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాశం స్వరూప, ఉప సర్పంచ్, అంగన్‌వాడి టీచర్ పద్మ పాల్గొన్నారు.


సీమంతం చేస్తున్న మాధవి